కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న కేటీఆర్

భద్రాచలం, మే 9: తల్లాడ మండలం మిట్టపల్లిలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభకు భద్రాచలం నుంచి యువత పెద్ద సంఖ్యలో వెళ్లారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, ఆకోజు సునీల్ ఆధ్వర్యంలో కొందరు పార్టీలో చేరారు. వీరిలో స్థానిక ప్రముఖులు తోటమళ్ల బాలయోగి, బచ్చు శ్రీనివాస్, కుంచాల సదానందం, శ్రీరంగం భార్గవ్, కొనకళ్ల వేణుగోపాల్, రామాంస, మల్ల సత్యనారాయణ ఉన్నారు.

కేటీఆర్‌ను కలిసిన ఇల్లెందు నాయకులు

ఇల్లెందు, మే 9: మిట్టపల్లిలో కేటీఆర్‌కు ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్, నాయకుడు దిండిగాల రాజేందర్ తదితరులు స్వాగతం పలికారు. రంగనాథ్, జాఫర్, జబ్బార్, మునిగంటి శివ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రుల పర్యటన

అశ్వారావుపేట, మే 9: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం అశ్వారావుపేట నియోజకవర్గంలో పర్యటిస్తారు. అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేస్తారు. స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో జరిగే సమావేశంలో పాల్గొంటారు.

ధాన్యం సేకరణ కేంద్రంలో అదనపు కలెక్టర్ తనిఖీ

కొత్తగూడెం టౌన్, మే 9: సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ శుక్రవారం తనిఖీ చేశారు. కొనుగోళ్లలో అవకతవకలకు తావు ఉండవద్దని అక్కడి సిబ్బందికి సూచించారు. రైతులను ఇబ్బంది పెట్టవద్దని, త్వరితగతిన కొనుగోలు చేయాలని, అకాల వర్షాలు సంభవిస్తే ధాన్యాన్ని వెంటనే కాపాడాలని ఆదేశించారు.

ఎస్‌వోపీ, సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ అమలుచేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో జీఎం (సెక్యూరిటీ) లక్ష్మీనారాయణ

కొత్తగూడెం సింగరేణి, మే 9: సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల్లో పని ప్రదేశాల్లో ఎస్‌వోపీ, సేఫ్టీ మేనేజ్‌మెంట్‌ను అమలు చేయాలని సింగరేణి జీఎం సెక్యూరిటీ లక్ష్మీనారాయణ సూచించారు. ఉన్నత పోలీస్ డిపార్ట్‌మెంట్, సీఐఎస్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ అధికారులతో సత్సంబంధాలు కలిగి ఉండాలని అన్నారు. అన్ని ఏరియాల సెక్యూరిటీ అధికారులతో హెడ్డాఫీస్ నుంచి శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. చెక్‌పోస్టుల్లో బొగ్గు లారీలను లోడింగ్‌కు పంపించే ముందు అన్ని పత్రాలు చూసి లోపలికి అనుమతించాలని సూచించారు. ఎక్స్ప్లోసివ్స్ మాగ్జీన్స్, ఎస్‌టీపీపీ, సోలార్ ప్లాంట్స్, డీజిల్ బంకుల దగ్గర సెక్యూరిటీ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్‌వోటు జీఎం వేణుమాధవ్, అన్ని ఏరియాల సెక్యూరిటీ అధికారులు తదితతరులు పాల్గొన్నారు.

'సమగ్ర యాజమాన్య పద్ధతులతో చీడపీడల నివారణ'

చుంచుపల్లి, మే 9: సమగ్ర యాజమాన్య పద్ధతులు, చర్యల వల్లనే పంటల్లో చీడ పీడల నివారణ సాధ్యమవుతుందని కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీనారాయణమ్మ పేర్కొన్నారు. కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు కలిసి సుజాతనగర్ మండలం ఉమ్మడి నర్సింహా సాగర్ పంచాయతీలో శుక్రవారం నిర్వహినంచిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వానకాలంలో సాగుచేసే పంటల్లో మోతాదుకు సరిపడా మాత్రమే ఎరువులను, పురుగుమందులను వినియోగించాలని రైతులకు సూచించారు. సుజాతనగర్ ఏవో నర్మద, శరత్, నర్సింహసాగర్ తదితతరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. Kothagudem Branch Rep by its Branch Manager it is stated that **Chinthalacheruvu Koteswara Rao,** S/o Ramulu. 43 years, Occ: Business, H No 20-2-21, Indira Nagar Colony, Palvoncha town and Mandal. Bhadradri Kothagudem District, is creating mortgage against his property shown below as security for the proposed trade loan. If anybody having any objection. they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

ACC sheet roofed house bearing H.No. 20-2-20 (PTIN NO.1108005004) with a plinth area of 200 Sq.feet in the house site of an extent of 111.11 Sq yards or 92.90 Sq Meters situated with in Municipal limits at Haritha College area, Indira colony. Palvoncha town and Mandal, Bhadradri Kothagudem District, SRO limits of Kothagudem bounded by **EAST :** House of Salma, **WEST :** House of Chinthalacheruvu Chandrakala (H.No.20-2-21), **NORTH:** House of Eswaraiah, **SOUTH :** Municipal Road.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem,
Bhadradri Kothagudem Dist.,
Cell:9849246278

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★ I, MORISETTI SRAVANI (Old Name), Resident of at H.No. 1-225, Thallada, Khammam Dist., TS. Hence, I have Changed My Name as VECHA SRAVANI (New Name), W/o. Vecha Sai Sandeep.

NT-343218

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

12న సర్టిఫికెట్ల వెరిఫికేషన్: డీఎంహెచ్‌వో

కొత్తగూడెం గణేశ్ టెంపుల్, మే 9: నేషనల్ హెల్త్ మిషన్ కింద జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో తాత్కాలిక, ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల నియామకాల కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌కు సంబంధించి 1:3 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ శుక్రవారం తెలిపారు. అభ్యర్థుల జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లోనూ, డీఎంహెచ్‌వో కార్యాలయ నోటీసు బోర్డులోనూ ఉంచినట్లు చెప్పారు. ఎంపికైన అభ్యర్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను 12న ఉదయం 10:30 గంటలకు చేపట్టనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

యువకుడి ఆత్మహత్య

మణుగూరు టౌన్, మే 9: మండలంలోని చిక్కుడుకుంట గ్రామస్తుడు కమ్మిశెట్టి సురేష్(34) శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి సోదరుడి ఫిర్యాదుతో అక్కడకు ఎస్సై రంజిత్ చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేశారు.

భద్రాచలంలో ఎండు గంజాయి 103 కిలోలు పట్టివేత

- ఒకచోట 74 కిలోలు..
- మరోచోట 29 కిలోలు

గంజాయి, నిందితులతో ఎక్సైజ్ పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

భద్రాచలం, మే 9: భద్రాచలంలో శుక్రవారం రెండుచోట్ల మొత్తం 103 కిలోల ఎండు గంజాయి పట్టుబడింది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా భద్రాచలం వద్ద రూట్ వాచ్, వాహనాల తనిఖీ చేపట్టారు. రాజస్థాన్ రాష్ట్రంలోని పెష్మాకు చెందిన అల్‌కుమార్, ఝున్‌ఝాన్‌కు చెందిన ముకేష్‌కుమార్ దేవా, పాల్వంచకు చెందిన లావుడ్యా దుర్గాప్రసాద్ కలిసి కారు, బైక్‌పై రూ.40లక్షల విలువైన 74 కిలోల ఎండు గంజాయి తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. గంజాయి తోపాటు కారు, ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనపర్చుకున్నారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో తిరుపతి, రమేష్, కరీం, బాలు, సురేష్, సుధీర్, హరీష్, విజయ్, హనుమంతు పాల్గొన్నారు.

ఆర్‌టీవో చెక్‌పోస్ట్ వద్ద..

భద్రాచలం ఆర్‌టీవో చెక్‌పోస్ట్ వద్ద జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్ ఆధ్వర్యంలో భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీ మున్నీసాబేగం, ఎస్సై అల్లూరి సీతారామరాజు, సిబ్బంది కలిసి శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఓ కారు నుంచి 29.500 కిలోల ఎండు గంజాయి స్వాధీనపర్చుకున్నారు. అందులో ప్రయాణిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. వీరిని కడపకు చెందిన సాయికృష్ణ, పవన్‌కుమార్ రెడ్డి, హైదరాబాద్‌కు చెందిన శ్రీహరిగా గుర్తించారు. ఒడిశాలోని మల్కన్‌గిరి సమీపంలోగల వనగడలి ప్రాంతంలో గంజాయి కొన్నట్లు, హైదరాబాద్ తరలిస్తున్నట్లు వెల్లడించారు. వారి నుంచి కారు, గంజాయి, మూడు సెల్‌ఫోన్లను అధికారులు స్వాధీనపర్చుకున్నారు. ఈ తనిఖీల్లో సిబ్బంది అలీం, బాబు, వీరబాబు, లలిత, రాకేష్, కిరణ్‌కుమార్, మనోహర్, జమాల్ షరీఫ్, నాగేశ్వరరావు, డ్రైవర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవ'సాయం'..!

ప్రకృతి వ్యవసాయ చక్రం పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

అశ్వారావుపేట రూరల్, మే 9: ప్రకృతి వ్యవసాయం లాభదాయకంగా ఉంటుందని, రైతులకు 'సాయం'గా ఉంటుందని వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త నీలిమ, వ్యవసాయ శాఖ అదనపు సంచాలకుడు రవికుమార్ అన్నారు. మండలంలోని మల్లాయిగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం 'రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. జీవ ప్రాజెక్ట్ ద్వారా గ్రామంలోని రైతులు ప్రకృతి వ్యవసాయానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రకృతి వ్యవసాయంతో ఖర్చు తగ్గుతుందని, లాభాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఆయిల్ పాం సాగులో అంతర పంటలుగా కోకో, వక్క, పిప్పళ్లు. తమలపాకు, మిరియాలు సాగు చేసుకోవచ్చని చెప్పారు. పచ్చి రొట్ట ఎరువుల ద్వారా భూమి సారవంతంగా మారుతుందన్నారు. ఫాం పాండ్‌ల ద్వారా చేపల పెంపకంతో అదనపు ఆదాయం వస్తుందని, గట్టు చుట్టూ కూరగాయ మొక్కలు నాటుకోవచ్చని చెప్పారు. మునగ సాగు కూడా లాభదాయకంగా ఉంటుందన్నారు. జీవ రైతులు దారా ప్రసాద్, రాములమ్మ, సింగమ్మ తమ సాగు అనుభవాలను వివరించారు. జీవ టీం తయారు చేసిన చక్రం, జీవామృతం, ఘన జీవామృతం, మల్చింగ్, కషాయాలు, బయోచార్, దేశీ వరి, మట్టి గుళికలపై జీవ ప్రాజెక్ట్ ఎఫ్ఆర్‌పీ శ్రీనివాసరావు, ఈఆర్‌పీ చక్రపాణి అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త కోటేశ్వరరావు, వ్యవసాయ అధికారి శివరాంప్రసాద్, ఉద్యానవన అధికారి వేణుమాధవ్, ఏఈవోలు షాకీరా భాను, రవీంద్ర, సతీష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్లు

రామవరం, మే 9: ఇంటర్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్ 2025 (క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటీవ్ టోర్నమెంట్)ను డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. టోర్నమెంట్‌కు కన్వీనర్‌గా ఏరియా జీఎం శాలెం రాజు వ్యవహరించారు. జీఎం పర్సనల్ వెల్ఫేర్ కిరణ్‌కుమార్, ఏరియా సీఎంవో ఏఐ జనరల్ సెక్రటరీ ఉపేంద్రబాబు, ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏజీఎం రామకృష్ణ, డీజీఎం శివకేశవరావు, పాలడుగు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

పలుగు, పార పట్టిన ఎంఈవో

కొత్తగూడెం గణేశ్ టెంపుల్, మే 9: ఆయన ఒక మండల విద్యాశాఖాధికారి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూడా. అయితే, ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ ఇంకుడు గుంత ఉండాలన్న కలెక్టర్ ఆదేశాల మేరకు స్వయం గా ఆయనే పలుగు, పార పట్టారు. ఇంకుడు గుంత నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రామవరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలోని ఖాళీ స్థలంలో శుక్రవారం ఇంకుడు గుంటను తీసి ఆదర్శంగా నిలిచారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన 26 మందికి జరిమానా

కొత్తగూడెం టౌన్, మే 9: అతిగా మద్యం తాగి వాహనాలను నడిపిన 26 మందికి జరిమానా విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు శుక్రవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్‌టౌన్ ఎస్సై రాకేశ్ కథనం ప్రకారం.. వన్‌టౌన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా పలువురు వాహనదారులకు బ్రీత్ ఎనలైజ్ చేయగా.. 13 మంది మద్యం తాగి వాహనం నడుపుతున్నట్లు రుజువైంది. వారిని కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ఎదుట నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు. దీంతో వారికి న్యాయమూర్తి జరిమానా విధించారు. అలాగే, కొత్తగూడెం ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 9 మంది, పాల్వంచ టౌన్ పీఎస్ పరిధిలో నలుగురు కూడా మద్యం తాగి వాహనం నడుపుతున్నట్లు అంగీకరించడంతో వారికి కూడా న్యాయమూర్తి జరిమానా విధించారు.

38 మంది మావోయిస్టుల లొంగుబాటు

వివరాలు వెల్లడించిన భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజు

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం ప్రగతి మైదాన్, మే 9 : వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 38 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు భద్రాద్రి జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. జిల్లా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ 81వ, 141వ బెటాలియన్ అధికారులు ఆదివాసీల అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు, ఆపరేషన్ 'చేయుత'కి ఆకర్షితులై మావోయిస్టులు లొంగిపోతున్నట్లు పేర్కొన్నారు. లొంగిపోయిన 38 మందిలో.. ఇద్దరు పార్టీ సభ్యులు, 16 మంది మిలీషియా సభ్యులు, ఏడుగురు వీసీఎంలు, ఆరుగురు కేఏఎంఎస్ సభ్యులు, ముగ్గురు చైతన్య నాట్యమండలి సభ్యులు, నలుగురు గ్రామ రక్షక దళ సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. లొంగిపోయిన తర్వాత వారికి చెందాల్సిన ప్రతిఫలాలు తక్షణమే అందేలా తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణ సహాయార్థం నగదు ప్రోత్సాహకాన్ని అందించినట్లు పేర్కొన్నారు.

'అలారం అలర్ట్'పై అవగాహన కల్పించాలి

ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల భద్రతాధికారుల సమీక్షలో ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం ప్రగతి మైదాన్, మే 9: దేశ సరిహద్దుల్లో భారత్–పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరినీ అప్రమత్తం చేయాలని, ముఖ్యంగా అలారం అలర్ట్‌పై అవగాహన కల్పించాలని ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. ఈ మేరకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమల భద్రతాధికారులతో జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. యుద్ధవాతావరణ నేపథ్యంలో పరిశ్రమల యాజమాన్యాలు, భద్రతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అలారం పద్ధతి గురించి తమ కంపెనీల ఉద్యోగులకు, వారి కుటుబాలకు, వారి కుటుంబాలకు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. భారజల కేంద్రం కమాండెంట్ అమిత్‌కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఎస్సీ ఇన్‌స్పెక్టర్ చెన్నూరి శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు, అశోక్ రెడ్డి, ఐటీసీ సెక్యూరిటీ ఆఫీసర్ మనీష్ శర్మ, కేటీపీఎస్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్, బీటీపీఎస్ అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

'పర్యావరణ పోటీలకు వివరాలు అందజేయండి'

కొత్తగూడెం టౌన్, మే 9: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 'పర్యావరణ పనితీరు – పున ర్వ్యవస్థీకరణ'లో భాగంగా జరిగే పోటీల్లో పాల్గొనే వారు ఈ నెల 15లోపు తమ వివరాలను అందజేయాలని కొత్తగూడెం కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజినీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు.

జర్నలిస్ట్ కుటుంబానికి పెన్షన్ మంజూరు

మణుగూరు టౌన్, మే 9: మణుగూరుకు చెందిన జర్నలిస్ట్ జగన్నాథరాజు ఇటీవల మృతిచెందారు. ఆయన భార్య అనురాధకు నెలకు రూ.మూడువేల పెన్షన్ మంజూరు లేఖను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో అందించారు. మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

బాల్య వివాహం జరిపించిన ఐదుగురిపై కేసు

పాల్వంచ రూరల్, మే 9: మైనారిటీ తీరకుండా బాల్య వివాహం జరిపించిన ఘటనలో ఐదుగురిపై పాల్వంచ రూరల్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. రేగళ్లకు చెందిన 14 ఏళ్ల బాలికకు పునుకుల గ్రామానికి చెందిన బొల్లెం రాజు (27)తో ఈ నెల 8న పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ఒక ఫంక్షన్ హాల్లో ఇరువైపులా పెద్దలు వివాహం జరిపించారు. ఈ సమాచారం ఐటీడీఏ భద్రాచలం ఎక్స్‌టెన్షన్ అధికారి ఉప్పాళ్ల శారదకు తెలిసింది. ఆమె ఈ ఘటనపై విచారణ జరిపి బాల్యవివాహాన్ని ప్రోత్సహించిన యువకుడి తల్లిదండ్రులు లింగరాజు, దీనమ్మ, బాలిక తల్లిదండ్రులు బాలరాజు, సునీతలతోపాటు వరుడు బొల్లెం రాజుపై పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పండ్లు, వస్త్రాలు పంపిణీ

భద్రాచలం, మే 9: తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్.కాంతారావు శుక్రవారం పండ్లు, నూతన వస్త్రాలు అందజేశారు. బాధ్యులు చంద్రప్రసాద్, కామేశ్వరరావు, రాజారెడ్డి, సూర్యనారాయణ, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ పాల్గొన్నారు.

12న ఉచిత నేత్ర శిబిరం

భద్రాచలం, మే 9: భద్రాచలంలోని తమ కార్యాలయంలో ఈ నెల 12న ఉచిత నేత్ర వైద్య శిబిరం ఉంటుందని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన శుక్రవారం అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతూ.. ఈ శిబిరాన్ని వరంగల్ శరత్ మాక్స్‌విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు నిర్వహిస్తారని చెప్పారు.

డివిజనల్ పంచాయతీ రాజ్ అధికారికి సత్కారం

కొత్తగూడెం టౌన్, మే 9: కొత్తగూడెం సబ్ డివిజన్ పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ ఉప ముఖ్య కార్యనిర్వాహక ఇంజినీర్ జగతి నాగేందర్‌ను ఆచార్య మద్దెల శివకుమార్ బృంద సభ్యులు శుక్రవారం సత్కరించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను కలిసి స్వీట్లు తినిపించారు. సభ్యులు లావుడ్యా సత్యనారాయణ, ఆంతోటి పాల్, మూడు గణేష్, ప్రసాద్ నాయక్, మద్దెల సాయి సుధీర్, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం తల్లడిల్లిన కోకిల.. దాహార్తి తీర్చిన ఫారెస్టు సిబ్బంది

కోకిలకు నీళ్లు తాపిస్తున్న సిబ్బంది

లక్ష్మీదేవిపల్లి, మే 9:తాగునీటి కోసం తల్లడిల్లిన ఓ కోకిలకు దాహార్తి తీర్చారు ఫారెస్టు సిబ్బంది. ఈ ఘటన ఇల్లెందు పరిధిలోని కాచినపల్లి రేంజ్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. విధులు ముగించుకొని వస్తున్న ఫారెస్టు సిబ్బందికి.. నిస్సత్తువగా ఉన్న కోకిల కన్పించింది. వీరిని చూసి కూడా అది ఎగరలేకపోతోంది. దానిని గమనించిన అటవీ సిబ్బంది.. తానిని పట్టుకొని నీళ్లు తాగించారు. కాస్త ఉపశమనం పొందాక దానిని అదే అడవిలో జాగ్రత్తగా వదిలారు. దీంతో అది మరికొంత శక్తిని కూడగట్టుకొని ఎగిరి వెళ్లిపోయింది.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

మూడు నెలలుగా నీరందక ఇబ్బందులు

చర్ల, మే 9 : చర్ల మండలం ఉప్పరిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గుట్టబోరు, కొత్తూరు గ్రామాల్లో తాగునీరందక సతమతమవుతున్న మహిళలు ఖాళీ బిందెలతో శుక్రవారం రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మూడు నెలలుగా తాగునీరు అందకపోవడంతో పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కేసీఆర్ పకడ్బందీగా అమలు చేసిన మిషన్ భగీరథ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దీంతో తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. వెంటనే సంబంధిత శాఖల అధికారులు స్పందించి తాగునీటి సమస్యలను పరిష్కరించాలని, రోజువారీగా మంచినీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరారు.

సంక్షేమ పథకాలు అందించాలని ధర్నా

ఆరు గ్యారెంటీల అమలులో సర్కారు విఫలం : సీపీఎం

భద్రాచలం, మే 9 : నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో భద్రాచలం మండల పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు, ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకపోవడంతో నిరుపేదలు ఇబ్బంది పడుతున్నారని, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ సైతం పూర్తిస్థాయిలో అందడం లేదని ఆరోపించారు. సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన సర్వే ద్వారా మా దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులకు వివరిస్తామన్నారు. అలాగే భద్రాచలం పట్టణ శివారు కాలనీలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో పూర్తిస్థాయిలో విద్యుత్ అందడం లేదన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం స్వామి, ఎంబీ.నర్సారెడ్డి, సంతోశ్‌కుమార్, సీతాలక్ష్మి, నాదెళ్ల లీలావతి, జ్యోతి, నాగరాజు, కుంజా శ్రీనివాస్, మాధవరావు, జీవనజ్యోతి, శ్రీనివాస్, బూపేందర్, శ్రీనివాస్, అజయ్, రాఘవయ్య, రమేశ్, కనకశ్రీ పాల్గొన్నారు.

'సీతారామ' పనులను వేగవంతం చేయాలి

– అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

అన్నపురెడ్డిపల్లి, మే 9: సీతారామ ప్రాజెక్ట్ కాలువ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మండలంలోని తొట్టిపంపు పంచాయతీ అన్నదైవం రెవెన్యూలో తొమ్మిదో ప్యాకేజ్‌లో భాగంగా రూ 357 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రధాన కాలువ పనులను కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి శుక్రవారం పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సీతారామ ప్రాజెక్ట్ పనుల్లో నాణ్యత ఉండాలన్నారు. నాలుగు నెలల్లో సాగు నీరు అందేలా పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. సీతారామ ప్రాజెక్ట్ సీఈ ఎ.శ్రీనివాసరెడ్డి, ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి, ఏవో అనూష తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన

దమ్మపేట, మే 9: మండలంలోని గండుగులపల్లిలో సీతారామ ఎత్తుపోతల పథకం పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే